నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, గురువారం 30 జనవరి 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY



మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ముంబయి కుల సంఘాల నాయకులు

కేంద్రం ఓబీసీల కులగణన చేపట్టాలి

- మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్

మహబూ బ్‌నగర్ అర్బన్, జనవరి 29 : కేంద్ర ప్ర భుత్వం ఓబీసీల కుల గణన చేప ట్టాలని ఓబీసీ ముఖ్య సల హా దారు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధ వారం ముంబయిలోని దాదర్ వద్ద డాక్టర్ బీఆర్ అంబే ద్కర్ సమాధి(చైతన్య భూమి)ని సందర్శించి ఆయన విగ్ర హా ని కి పూలమాల వేసి నివా ళుర్పిం చా రు. అంతకు ముందు మాజీ మంత్రికి ముంబయిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సం ఘాల ప్రతిని ధు లు పంచశీల ఘనంగా స్వాగతం పలి కా రు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ మాట్లాడుతూ ఓబీసీల కుల గణ జరిపి చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజ ర్వేషన్లు అమ లు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ముం బయిలో వలస కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్య లను కూడా అ క్కడి వారి దృష్టికి తీసు కొచ్చారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ ముంబయి ప్రధాన కార్య దర్శి శివరాజ్ బొల్లె, కురుమ సంఘం నాయకుడు జెట్టా కృష్ణ, రజక సంఘం నాయకుడు బందు రత్నవాత్, కార్మిక నేత రవీందర్ మహరాజ్, సైదులు గౌడ్, లక్ష్మణ్‌నాయి, అశో క్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే విజయుడు

ప్రభుత్వం ప్రజల మాట వినాలి

- న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- సమస్యలు లేవనెత్తే కంపెనీలు మాకొద్దు
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి
- ఇథనాల్ కంపెనీ రద్దు చేసేంత వరకు వదలం
- ఎమ్మెల్యే విజయుడు

అలం పూరు/రా జోళి, జనవరి 29 : ఏ ప్రభుత్వం అ యినా ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి విన్న పాలను, డిమాం డ్లను పరిగణనలోకి తీసుకుని నడుచుకో వాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజలచే ఏర్పాటైన ప్రభుత్వం ప్ర జల మాట వినాలని సూచిం చా రు. రాజోళి మండలం పె ద్ద ధన్వాడ గ్రామ రైతులు మా ప్రాంతంలో ఇథనాల్ కెమి కల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయొద్దని అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలకు బుధవారం ఎమ్మెల్యే విజయుడుతో కలిసి ఎమ్మెల్సీ చల్లా మద్దతు పలికారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ రైతులకు కీడు చేసే కంపెనీలు రద్దయ్యే వరకు మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఏ దైనా కంపెనీ ఏర్పాటు చేయదలచినప్పుడు స్థానిక రైతుల అభిప్రాయ సేకరణ తీసు కోకుండా ఎక్కడా ఏ కంపెనీ ఏ ర్పాటు చేయవద్దన్నారు. అలాంటిది బంగారు పంటలు పండే నడిగడ్డ ప్రాంత నల్లరేగడి భూముల్లో గ్రామాల మ ధ్య చిచ్చుపెట్టే ఇథనాల్ కంపెనీ వద్దని స్థానికులు గత మూ డు నెలల నుంచి రకర కాలుగా నిరసన కార్య క్రమాలు చేప డుతుంటే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవ డం లేదని ప్ర శ్నించారు. రైతుల పక్షాన గత రెండునెలల కిందట కలెక్టర్, సీఎం రేవంత్‌రెడ్డికి కూడా కంపెనీని రద్దు చేయాలని విన తిపత్రం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజామాబాద్ జిల్లా నిర్మల్‌లో ఇలాంటి కంపెనీనే ప్రజల అభిప్రా యాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుని రద్దు చేసింది. ప్రజల మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు నష్టం కలిగించే అ న్ని కంపెనీల అనుమతులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజల వెన్నంటే ఉంటాం :

అలంపూర్ ఎమ్మెల్యే, విజయుడు

రైతులకు నష్టం చేసే ఇథనాల్ కంపెనీ ఏర్పాటు అను మతులను ప్రభుత్వం రద్దు చేసేంతవరకు వదలమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి అన్యాయం జరిగినా వారి వెన్నంటి ఉండి కాపాడుకుం టా మన్నారు. పచ్చని పొలాల్లో చిచ్చు పెట్టె కంపెనీ మా ప్రజలకొద్దని చెప్పారు. రైతులకు ప్రభుత్వాలు మేలు చేయక పోయినా ఫర్వాలేదు కానీ కీడు మాత్రం చేయవద్దని సూచిం చా రు. ఇప్పటికైనా ప్రభుత్వం కంపెనీ ఏర్పాటుపై పునరాలోచన చేసి దానిని రద్దు చేసే దిశగా చర్యలు తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో వివి ధ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

- కొల్లా పూర్‌మున్సిపాలిటీ ఎదుట ఖాళీ బిందెలతో మహి ళ ధర్నా

ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ప్రజలు

కొల్లా పుల్ రూరల్, జనవరి 29 : కొల్లా పుల్ మున్సి పా టీలోని పలువార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిం చాలని మహి ళు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధ వారం కొల్లా పుల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట 19వ వార్డుకు చెందిన మహి ళు ఖాళీ బిందెలతో ధర్నా నిర్వ హిం చా రు. ఈ సందర్భంగా మహి ళు మాట్లాడుతూ పట్ట ణంలో గత ఐదు నెలలుగా తాగునీళ్లు సర ఫా కాక పోవ డంతో తీవ్ర ఇబ్బం దు లు ఎదుర్కొం టున్నామని, సమ స్యను పరిష్కరిం చాలని పలుమార్లు అధికారులకు విన్న విం చా పట్టిం చు కోవడం లేదని ఆరో పిం చా రు. నెలలుగా చేతిపం పులతో చాలీచాలని నీటితోనే కాలం వెళ్ల దీస్తున్నా మని, వేసవిలో పరిస్థితి మరింత దారు ణంగా ఉంటుం దని ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసు కోవాలని డి మాండ్ చేశారు. మున్సిపల్ కమిషన ర్ వివరణ కోరగా, పట్టణంలో ఎక్కడ తాగునీటి సమస్య ఉందో గుర్తించి పరి ష్కరించేం దు కు చర్యలు తీసుకుం టా మని చెప్పారు.

మిర్చి బస్తాలకు నిప్పు

- మంటల్లో కాలిపో యిన 10 క్వింటాళ్ల ఎర్ర బంగారం

అయిజ, జనవరి 29 : మండలంలోని టీటీదొడ్డి గ్రా మంలో ఓ రైతు ఎండు మిర్చి బస్తాలకు నిప్పం టు కొని తీ వ్రంగా నష్టపో యిన ఘటన ఆలస్యంగా వెలు గులోకి వ చ్చింది. మండలంలోని టీటీదొడ్డి గ్రామానికి చెందిన రైతు బార్కి భీమన్న తనకున్న మూడు ఎకరాల్లో పండిం చి న ఎండిన మిర్చి పంటను మార్కెట్‌కు తర లిం చేం దు కు సో మవారం మధ్యాహ్నం సంచుల్లో నింపి భోజనం కోసం ఇంటికెళ్లాడు. ఇంటికెళ్లి భోజనం చేసి పొలానికి వచ్చేలోగా సంచుల్లోని మిర్చి పంట అగ్నికి ఆహుతైందని, మంటల ను ఆర్పేం దు కు ప్రయ త్నిం చా దాదాపు 10క్వింటాళ్ల మి ర్చి కాలిపో యిందని రైతు భీమన్న తెలిపారు. గుర్తు తెలి యని వ్యక్తులే పంటకు నిప్పం టి ంచిం టు లు అనుమానం ఉం దని, బుధవారం తాసీల్దార్ జ్యోతికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విన్న వి చేశారు.

వేరుశనగకు మద్దతు ధర పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆందోళనకు దిగిన రైతులు

పాలమూరులో ఉద్రిక్తత

- వేరుశనగకు మద్దతు ధర కోసం రైతన్నల ఆగ్రహం
- క్వింటాకు ఇస్తామన్న రూ.200 ధర కోసం డిమాండ్
- రెండో రోజు పంటను అమ్ముకొనేందుకు పరేషాన్
- రైతులను అడ్డుకున్న పోలీసులు
- అధికారులు, వ్యాపారులతో మార్కెట్ చైర్‌పర్సన్ చర్చలు

నేడు వ్యవసాయ మార్కెట్‌కు సెలవు

మహబూ బ్‌నగర్ మార్కెట్ యార్డుకు మంగళవారం 27,035 బస్తాల వేరు శన గ బస్తాలు వచ్చాయి. అయితే వాటి విక్ర యాలు ఆలస్యం కావ డంతో పాటు సరుకు లిఫ్టింగ్ కూడా చేయలేదు. దీంతో గురువారం మార్కెట్ యార్డుకు సెలవు ప్రక టి స్తున్నట్లు మార్కెట్ చైర్‌పర్సన్ బెక్కరి అనిత బుధవారం ప్రక టనలో తెలిపారు. తిరిగి శుక్రవారం మార్కెట్‌లో క్రయవిక్ర యాలు యథా విధిగా జరు గుతాయని పేర్కొన్నారు. ఈ విష యాన్ని రైతులు గమనించి మార్కెట్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

పాలమూరు, జనవరి 29 : మహబూ బ్‌నగర్ మార్కెట్ యార్డులో రైతులు బుధవారం కూడా వ్య వ సాయ మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించి ఆం దో ళ నిర్వహిం చా రు. రైతులు గత రాత్రి మంగళ వారం మార్కెట్ కమిటీ చైర్మన్ చెప్పిన ప్రకారం క్వింటాపై రూ.200ధర పెంచాలని కోరారు. వ్యాపా రులు మాకు రూ.200పెంచితే మాపై భారం పడు తుందని చేతులెత్తేయడంతో రైతులు బుధవారం మ రోసారి వ్యవ సాయ కార్యాలయాన్ని ముట్టడించి ఆందో ళ నిర్వ హిం చా రు. విషయం తెలుసుకున్న పో లీసులు మార్కెట్ కార్యాల యానికి చేరుకొని ధర్నా విర మిం చాలని రైతులను విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులు వ్యాపారుల దగ్గర కొన్న ధాన్యం రూ.13వేల పైన పెట్టి కొనుగో లు చేస్తే నాణ్యమైనదని, పంటపండిం చి న తరువాత పంట ధాన్యం నాణ్యత లేదని వ్యాపారులు అం టుండడం ఏంటని మండిప డ్డారు. అన ంతరం చైర్ పర్సన్, ఆర్డీవో, తాసీల్దార్, పోలీస్ అధికారులు వ్యాపారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ చైర్‌పర్సన్ ఇచ్చిన మాట ప్ర కారం రైతులకు క్వింటాల్‌పై రూ. 200 మద్దతు ధర ను ఇవ్వాలని కోరారు. మార్కెట్ యార్డులో తగిన సదుపా యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, కనీసం తాగ డానికి నీరు కూడా లేని పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వి ధం గా మార్కెట్ యార్డులో హమ ళీలు కూడా రైతులతో అస శ్యంగా వ్యవ హరిస్తున్నారని అసహనం వ్య క్తం చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ధరను అమలు చే యకపోతే మళ్లీ నిరసనలు చే స్తామని తెలిపారు.

మార్కెట్ యార్డులో కొనుగోలు చేసి నింపిన పల్లి

రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

కనీస వసతులు లేవు..

పాలమూరు మార్కెట్ యార్డులో కనీస వసతులు కూడా లేవు. తాగడానికి నీళ్లు లేక పోవడంతో బయట హోటళ్ల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి దాపు రిం చిది. మార్కెట్‌యార్డులో విద్యు త్తీపాలు కూడా స క్రమంగా లేవు. రైతులతో హమా ళీలు, మార్కెట్ సిబ్బంది దురుసుగా ప్రవర్తి స్తున్నారు. గత ప్రభుత్వం మార్కెట్ యార్డులో భోజ న శా ల ఏర్పాటు చేసినా రైతులు కష్టాలు తప్పట్లేవు. క్వింటాపై రూ.200 పెంచి ఇవ్వాలని మార్కెట్ చైర్‌ప ర్సన్ చెప్పినా వ్యాపారులు ఆమె మాటకు కూడా విలువ ఇవ్వడం లేదు.

– కిష్టప్ప, ఉలిగుండం, దామరగిద్ద మండలం, నారాయణపేట జిల్లా

పెట్టుబడి కూడా రావడం లేదు..

ఐదు ఎకరాల్లో పల్లి సాగు చేశాను. నేను విత్తనాల కోసం 4 క్వింటాళ్ల పలుకు కొను గోలు చేయగా క్వింటాకు రూ.13 వేలు తీసుకు న్నారు. మొత్తం పెట్టుబడి రూ.లక్షన్నర అయింది. అదే పల్లిని పండించి అమ్మడానికి పాల మూరు మార్కెట్ యార్డుకు తీసుకురాగా 33 క్వింటాళ్లు అయ్యాయి. ఇక్కడి వ్యాపారులు క్వింటాకు రూ.3,860 ఇస్తున్నారు. దీంతో కనీసం పంట పెట్టుడి కూడా వచ్చే పరిస్థితి లేదు. వ్యాపా రులు మార్కెట్‌లో రైతులను నిల దీసీ చేస్తున్నారు.

– రాజు, నల్లవెల్లి, కోయిలకొండ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా

పోలీసులతో వాగ్వాదానికి దిగిన రైతులు

స్కూటీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఊట్కూర్, జనవరి 29 : ఆర్టీసీ బస్సు, స్కూటీని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయప డిన ఘటన బుధ వారం ఊట్కూర్ మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై, స్థానికుల క థనం మేరకు గ్రామానికి చెందిన ఇర్ఫాన్, షఫాయత్, షాబాద్ స్కూటీపై పెట్రోల్ పోసుకునేందుకు చెక్‌పోస్టు వైపు ప్రయాణిస్తున్నారు. ఇదే సమయంలో మక్తల్ నుంచి నారాయ ణపేటకు వెళ్లాల్సిన ఆర్టీసీ బస్సు ఊట్కూర్ బస్టాండ్ సర్కిల్ వైపు వస్తూ ముస్లిం శ్మశాన వాటిక సమీపంలో ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీ కొట్టింది. తీవ్రంగా గాయ డిన యువకులను అంబులెన్స్‌లో హైదరాబా డ్‌కు తరలిస్తుం డ గా ఇర్ఫాన్ (19) మార్గమ ధ్యంలో మృతిచెం దిట్లు బంధువులు తెలిపారు. మరో ఇద్దరు యువకులు షఫాయత్ మహబూ బ్‌నగర్ ఎస్వీఎస్ దవా ఖానలో, షాబాద్ హైదరా బాద్ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. బాధిత కుటుం బ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

కోళ్ల పరిశ్రమను తొలగించాలి

- తుంకినీపూ ర్ వాసుల ధర్నా

మూసాపేట, జనవరి 29 : మండలంలోని తు ంకినీపూ ర్‌లో ఉన్న మణి కోళ్ల పరిశ్రమను తొల గిం చాలని బుధవారం గ్రామస్తులు ఆ పరిశ్రమ ఎదుట టెంట్ వేసి ధర్నా నిర్వహించారు. కోళ్ల పరిశ్రమ చు ట్టూ వ్యవ సాయ పంట పొలాలు ఉంటాయి. పం టల కాపాలకు వెళ్లిన రైతులు అడవి పందులను బె దిరించడం కోసం టార్చ్ లైట్ వేస్తుంటారు. పొలాల పక్కనే కోళ్ల పరిశ్రమలో పనిచేసే కూలీలు నివాసం ఉంటారు. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి పంట పొలాలకు కాపాలగా వెళ్లిన రైతులు టార్చ్ లైట్ వేయడంతో ఆ లైట్లు తమ ఇంటికి వేశారని ఆ కూలీలు గ్రామ రైతులను చితకబాదారు. దీంతో మహేశ్, స్వామి, రవీందర్, శివకు రక్తగాయాల య్యాయి. విషయం గ్రామంలో తెలియ డంతో గ్రా మస్తులంతా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరు కో డం తో కూలీలు అక్కడి నుంచి పారిపోయారు. బుధ వారం ఉదయం గ్రామస్తులంతా కలిసి ఉదయం కో ళ్ల పరిశ్రమ నుంచి దుర్వాసన రావడంతో పాటు, రా త్రి సమయంలో రైతులకు రక్షణ లేకుండా పోయిం దని పరిశ్రమ ఎదుట టెంట్ వేసి ధర్నా చేప ట్టా రు. విషయం తెలుసుకున్న మూసాపేట ఎస్సై వేణు, అ డ్డాకుల ఎస్సై శ్రీనివాసులు అక్కడికి చేరు కొని గ్రా మస్తులతో జరి గిన ఘటనపై ఆరా తీశారు. తర్వాత గ్రామస్తులు, కోళ్ల పరిశ్రమ వారితో మాట్లాడి నచ్చ జెప్పారు. మొదట గాయ పడిన వారు ఫిర్యాదు చేస్తే దాడి చేసిన వారిపై చట్టపర మైన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కోళ్ల పరిశ్రమ తో జరుగుతున్న ఇబ్బం దు లపై ఫిర్యాదు చేస్తే సం బంధిత అధికారులకు సమాచారం ఇస్తామని చెప్పా రు. రేపు ఉదయం పరిశ్రమ యజమాన్యం, గ్రామ స్తులు కలిసి చర్చించాక సమస్య పరి ష్కారం కాకపో తే ఉన్న తాధికారులకు సమాచారమిచ్చి వారి సూ చన మేరకు చర్యలు తీసుకుం టా మని ఎస్సై హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు.

తుంకినీపూర్ కోళ్ల పరిశ్రమ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

కాల్వ సర్వేను అడ్డుకున్న రైతులు

- ఉమామహేశ్వర జలాశయం సర్వే పనులకు వ్యతిరేకంగా నిరసన
- ఉప్పునుంతల పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

ఉమామహేశ్వర జలాశయం సర్వేపనులను అడ్డుకుంటున్న గుంపనపల్లి రైతులు

అచ్చం పేటరూరల్, జనవరి 29 : మండలంలోని గుంప ళ్లి గ్రామంలో బుధవారం ఉమామహేశ్వ ర జలా శయ సర్వే పనులను రైతులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఉమామహేశ్వర జలా శయ సర్వే పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరు కొని సర్వే కోసం వచ్చిన అధికారుల వైపు రైతు లు వెళ్లకుండా అడుపు చేశారు. పెద్దసం ఖ్యలో పోలీ సులు చేరుకుని రైతులను సర్వేపనుల ప్రాంతం నుంచి బలవంతంగా లాక్కెళ్లి ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు తర లిం చారు. ఈ సందర్భంగా గుంప ళ్లి రైతులు మాట్లాడుతూ తాము జలా శయ సర్వే ప నులను వ్యతిరేకిస్తున్నా.. తమ భూములు కోల్పో తామని తెలిపినా పట్టించుకోకుండా తమను బల వంతంగా పోలీసులు అరెస్టు చేశారని ఆరోపిం చా రు. తమకు ఉన్న కొద్దిపాటి భూములు జలాశయం సర్వే పనులలో ముని పోతే తాము ఎలా బత కాల ని ప్రభుత్వాన్ని ప్రశ్నిం చా రు. జలా శయం సర్వే ప నులను అడ్డగిస్తారనే అనుమానంతో గుంపన్‌పల్లి గ్రామంలో ఉన్న వారందరినీ బలవంతంగా అదు పులోకి తీసు కొని అచ్చంపేటకు దూరంగా ఉన్న ఉ ప్పునుంతలల పోలీస్ స్టేషన్ తర లిం చారు. రైతులు, మహిళలు, యువకులు, చిన్న ళ్లిలు ఉన్నారని, ప్ర భుత్వం తమపై ధమనకాండను ప్రయో గిస్తున్నదని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 22 మందికి అస్వస్థత

ధన్వాడ, జనవరి 29 : ధన్వాడ ప్రభుత్వ బా లుర ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యా హ్న భోజనం వికటిం చిది. సాయంత్రం 3 గంటలకు ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసు కోవడంతో వారు పాఠశాల హెచ్ఎం న ర్సింహా చారికి విషయం తెలిపారు. అంతలో నే మరో 19 మంది విద్యార్థులు కడుపు నొ ప్పి, తలతిరగడం జరుగుతుందని చెప్పడం తో డాక్టర్ అనూ షకు సమా చారం ఇవ్వగా ఆమె వెంటనే సిబ్బందితో పాఠశాలకు చేరుకొని వా రికి వైద్య పరీక్షలు నిర్వహిం చా రు. ఈ సందర్భంగా డాక్టర్ మట్లాడుతూ కలు షి త వైఖ నీరు లేదా ఆహారం తీసు కోవ డం ద్వారానే వాంతులు, విరేచనాలు వ స్తా యని తెలిపారు. అయితే గత పది రో జు ల నుంచి విద్యార్థులకు మినరల్ వాటర్ ను అందిస్తున్నామని, మధ్యాహ్న భోజ నమే విద్యార్థుల అస్వస్థతకు కారణం అ య్యిండొచ్చని హెచ్ఎం తెలిపారు. విద్యా ర్థులు అస్వస్థతకు గురికావ డంతో వారి తల్లిదండ్రులు ఆందో ళ చెందుతున్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యురాలు

కొండచిలువ పట్టివేత

వనపర్తి టౌన్, జనవరి 29 : వనపర్తి మండ లంలోని కాశింనగర్ ఎర్రగట్టుతం డకు చెందిన నర్సింహ వ్యవసాయ పొలంలో పెద్ద కొండచి లువను పట్టుకున్నట్లు సాగర్స్ స్నేక్ సొసైటీ వ్య వ స్థాకులు కృష్ణసాగర్ తెలిపారు. బుధవారం ఎర్ర గట్టుతం డకు చెందిన నర్సింహ తన పొ లంలో బుడ్డల పొట్టుకు రక్షణగా వేసుకున్న వల లో చిక్కుకున్న పామును గమనిం చి నర్సింహ భార్య లక్ష్మి భయాందో ళకు గురై కేకలు వేసిం ది. ఆమె అరు పులు విని సమీపంలో ఉన్న రైతు లు అక్కడికి వచ్చి చూడగా 11 ఫీట్ల పొడవు, 18 కేజీల పొడవు ఉన్న కొండ చిలువను గమ నించారు. మాజీ సర్పంచ్ రాములు ఇచ్చిన స మా చారం మేరకు కృష్ణసాగర్ తండాకు చేరు కొ ని కొండచిలువను పట్టుకొని రైతులకు అవగా హన కల్పించారు. కార్య క్రమంలో స్నేక్ సొసైటీ సభ్యులు కుమార్, గోపాల్, సాయి ఉన్నారు.

కొండ చిలువను పట్టుకున్న స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణసాగర్